ABN ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి | తమిళనాడు

భరతనాట్యం గొప్పదనాన్ని గౌరవించాలి

● కలైమామణి బాలాదేవి చంద్రశేఖర్

అడయార్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): భరతనాట్య కచేరీల్లో ప్రధానమైన నృత్య కూర్పుల గొప్పతనాన్ని గౌరవించడం, కాపాడటం ఎంతో ముఖ్యమని ఇందుకోసం తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని కలైమామణి బాలాదేవి చంద్రశేఖర్ అన్నారు. 'యాన్ ఓల్డ్ ఆఫ్ ది తంజావూర్ క్వార్టెట్ - ఏ ట్రెడిషనల్ మార్గమ్' అనే పేరుతో రూపొందిన డిజిటల్ ఆడియో ఆవిష్కరణ ఆదివారం జరిగింది. మైలాపూర్‌లోని టీఏజీ దక్షిణామూర్తి హాలులో జరిగిన ఓ కార్యక్రమంలో న్యూఢిల్లీలోని సంగీత నాటక అకాడెమీ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు, కలైమామణి నందిని రమణి, ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త నల్లి కుప్పుస్వామి చెట్టి పాల్గొని రిలీజ్ చేశారు. ఇందులో కలైమామణి బాలాదేవి చంద్రశేఖర్ మాట్లాడుతూ, 'ఇది సాంప్రదాయ భరతనాట్య మార్గం, నృత్య ఉపచార శ్రేణి కొనసాగిస్తుందని, ఈ వినూత్న ప్రాజెక్టు సంప్రదాయ భరతనాట్య అవగాహనలో కొత్త పునరుజ్జీవనానికి దారితీసే లక్ష్యంతో ఉందని, నందిని రమణి మార్గదర్శకత్వంలో దీన్ని రూపొందించినట్టు పేర్కొన్నారు.



డిజిటల్ ఆడియోను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు